
# సూర్య


నేటి దినపత్రిక

www.suryaa.com

**17** వ వసంతంలోకి



మెదక్



సంగారెడ్డి



సిద్దిపేట

శుక్రవారం 15 డిసెంబర్ 2023


## గ్యాస్ అక్రమ రీఫిల్లింగ్ కేంద్రాలపై పోలీసుల తనిఖీలు

- గుట్టు చప్పుడు కాకుండా బొల్లారంలో గ్యాస్ అక్రమ దందా
- ఎన్ని ప్రమాదాలు జరిగినా ఆగని అక్రమ గ్యాస్ రిఫిల్లింగ్ దందా



వివరాలు 4లో

## మంత్రిని కలిసిన ఎంపిటిసి



మునిపల్లి మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన దామోదర రాజనర్సింహను గురువారం ఎంపిటిసి పాండు పుష్ప గుచ్చం అందజేసిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు, పెద్దగోపులరం ఎంపీటీసీ పాండు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## పోలీసు శాఖకు... మంచి పేరు తేవాలి

### : జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్



. సంగారెడ్డి సూర్య మెజర్ న్యూస్.. ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానం ద్వారా ప్రజలకు మరింత చేరువ అవుతూ, ఎలాంటి ఆపద సమయంలోనైన మేమున్నాం అన్న భరోసా ప్రజలలో కల్గించే విధంగా, ప్రజలలో పోలీసు శాఖ గౌరవాన్ని పెంచేలా విధులను నిర్వర్తించాలి.. సంగారెడ్డి, జహీరాబాద్ సబ్ డివిజన్ పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారానికై ఏర్పాటు చేసిన దర్బార్ కార్యక్రమంలో... జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ ఐ.పి.యస్. పాల్గొన్నారు. సంగారెడ్డి, జహీరాబాద్ సబ్ డివిజన్ పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారానికై గోకుల్ ఫంక్షన్ హాల్ సంగారెడ్డి నందు ఏర్పాటు చేసిన దర్బార్ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ.. మారుతున్న సమాజ పరిస్థితులకు అనుగుణంగా ప్రతి ఒక్కరు తమ వృత్తి నైపుణ్యాలను పెంపొందించుకోవాలని, ప్రతి ఒక్కరికీ కంప్యూటర్ పై అవగాహన ఉండాలని అన్నారు. ప్రతి ఒక్క పోలీసు అధికారి, సిబ్బంది నీట్–టర్న్ఔట్ ఉండాలని అన్నారు. సిబ్బంది అందరికీ అన్నిరకాల విధులపై అవగాహన ఉండాలని సూచించారు. పోలీసు స్టేషన్ కు వచ్చిన వారితో మర్యాదగా నడుచుకోవాలని సూచించారు. ఎట్టి పరిస్థితులలోనూ పోలీసుశాఖ ప్రతిష్టకు భంగం కలగకుండా, పోలీసులపై ప్రజలకున్న ఉన్న గౌరవయం, విశ్వాసం తగ్గకుండా చూడాల్సిన బాధ్యత క్షేత్ర స్థాయి సిబ్బందిపైనే ఉంటుందన్నారు. అనంతరం సిబ్బందితో మాట్లాడుతూ.. సిబ్బంది సమస్యలను ఓపిగ్గా విని, వారి సమస్యల సత్వర పరిష్కారం దిశగా అడుగులు వేయడం జరుగుతుందన్నారు. పోలీసు శాఖ ఉన్నతికి అహర్నిశలు కృషి చేసే సిబ్బంది వెల్ఫేర్ చూడటం నాబాధ్యత అని, సిబ్బంది శ్రేయస్సు కోసం ఎల్లవేళలా ముందు ఉంటానని, వారి సమస్యలను వీలైనంత తొందరలోనే పరిష్కరిస్తానని అన్నారు. ఇందులో భాగంగా సూపర్ మార్కెట్ తరహాలో కాంటీన్ ఆధునీకరణ. ఉత్తమ ప్రతిభ కనబరిచిన సిబ్బందికి, రివార్డు, పతకాలు అందించడం సిబ్బందిలో మానసిక ఉల్లాసాన్ని పెంపొందించేందుకు స్పోర్ట్స్ మీట్. దర్బార్ ఏర్పాటు చేసి, సిబ్బందితో ముఖాముఖిగా మాట్లాడి తమ సమస్యలను ఓపికగా విని తక్షణ పరిష్కారానికి పూనుకున్న జిల్లా ఎస్పీ గారికి అధికారులు, సిబ్బంది కృతజ్ఞతలు తెలియజేస్తూ ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు.ఎస్పీ డా..శ్రీ పి.అశోక్, రఘు డియస్పి జహీరాబాద్, రమేష్ కుమార్ డియస్పి సంగారెడ్డి, డిపిఒ.సుపెరిండెంట్స్ వెంకటేశం, అశోక్, ఐ.టి.సెల్ ఇన్స్పెక్టర్ విజయ్ కృష్ణ, జహీరాబాద్, సంగారెడ్డి సబ్ డివిజన్ సి.ఐ.లు, యస్.ఐ.లు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కాలనీ సమస్యలకై... ‘బస్తి దర్శన్’



### సమస్యలపై స్పందించాలని అధికారులను ఆదేశించిన కార్పొరేటర్.



రామచంద్రాపురం మేజర్ న్యూస్ ; గురువారం నాడు రామచంద్రపురం డివిజన్ వాసవి నగర్ కాలనీ లో జలమండలి డిజిఎం శివకృష్ణ,మేనేజర్ జనార్దన్,జిహెచ్ఎంసి శానిటేషన్ సిబ్బందితో కలిసి కాలనీ లో ఉన్న సమస్యల గురించి బస్తి దర్శన్ కార్యక్రమం నిర్వహించి సమస్యలు అడిగి తెలుసుకున్న స్థానిక కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ .కాలనీ లో ప్రధాన సమస్య గా కాలనీ పక్కన నూతనంగా నిర్మించిన మార్బుల్ దుకాణాల ముందు భాగంలో ఉన్న డ్రైనేజీ మ్యాంహోల్ మూసివేయడంతో కాలనీ లో ఉన్న డ్రైనేజీ మొత్తం ఇళ్లలోకి చేరి చాల ఇబ్బంది పడుతున్నాము అని చెప్పడంతో మార్బుల్ షాప్ ఓనెర్తో మాట్లాడి మ్యాంహోల్ తెరిపించాలి అని జలమండలి ఆదేశించిన కార్పొరేటర్.రెండు మూడు రోజులలో సమస్య పరిష్కరిస్తాం యాజి కాలనీ వాసులకు తెలిపిన కార్పొరేటర్.వారితో మురళి, నర్సింహారెడ్డి, వరుణ్, శోభా, వంశీ, ఖాజా, మల్లికార్జున్, మోహన్, కాలనీ వాసులు తదితరులు.

## చట్టాలపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలి – అడిషనల్ డీజీపీ ఎస్ మల్లారెడ్డి

రాయపోల్, మేజర్ న్యూస్: విద్యార్థులు చట్టాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని అడిషనల్ డీజీపీ మల్లారెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రమైన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాయపోల్ లో విద్యార్థులకు మహిళల రక్షణ చట్టాల గురించి అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దేశ నుంచే అన్ని రకాల చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని కోరారు. బాల్య వివాహలపై అవగాహన కలిగి ఉండాలని సైబర్ నేరాలపై పూర్తిగా అవగాహన కలిగి ఉండాలని సూచించారు. గ్రామాల్లో అపరిచిత వ్యక్తులు ఉంటే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. మహిళలు పిల్లల రక్షణ చట్టాలపై తెలుసుకోవాలన్నారు. గంజాయి మత్తులో యువత చిత్తు కావద్దని వివరించారు. సోషల్ మీడియా మోసాల పట్ల అవగాహన పెంచుకోవాలన్నారు.

# బాలల శిశు సంరక్షణ కేంద్రాలకు దత్తత పైన శిక్షణ

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ; గురువారం నాడు సంగారెడ్డి జిల్లాలోని మహిళా ప్రాంగణంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం,జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ సంగారెడ్డి మరియు వైక్ స్వచంద సంస్థ ఆధ్వర్యంలో సంగారెడ్డి మరియు మెదక్ జిల్లాలోని 12 బాలల శిశు సంరక్షణ కేంద్రాలకు దత్తత పైన శిక్షణ ఇవ్వడమయింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా హాజరయిన డి డబ్ల్యుఓ సంధ్యారాణి మాట్లాడుతూ, శిశు సంరక్షణ కేంద్రాలు వారి యొక్క పిల్లల యొక్క సంబంధిత వివరాలు అన్నీ కూడా దగ్గర పెట్టుకోవాలని వివరించారు.దత్తతకు అర్హత కలిగిన పిల్లల వివరాలు దత్తత పోర్టల్ లో అప్లోడ్ చేయాలని తెలియజేశారు. అందరూ కూడా జువెనైల్ జస్టిస్ యాక్ట్ 2021 ప్రకారం శిశు సంరక్షణ కేంద్రాలు నడపాలన్నారు. చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మెన్ రాజారెడ్డి మాట్లాడుతూ బాలల న్యాయ చట్టం ప్రకారం ప్రతి పిల్లవాడి వివరాలు కార వెబ్సైట్ లో ఆన్లైన్ లొ ఉండాలన్నారు. సంగారెడ్డి జిల్లాలోని డి సి పి యు యూనిట్ చాలా



బాగా పని చేస్తుందని తెలిపారు.కొద్ది రోజుల క్రిందట 4 మంది తప్పి పోయిన బాలికల తల్లి తండ్రుల కు అప్పగించడ మయింది. ఈ కార్యక్రమంలో సి డబ్ల్యూ సి సభ్యులు విష్ణుమూర్తి మెదక్ సి డబ్ల్యూ సి సభ్యులు ఉప్పలయ్య, డిసిపిఓ రత్నం,డిసిపిఓ కర్ణశీల, రామకృష్ణ, లింగం, నాగరాజు ,శిశు రక్షణ కేంద్రాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## నేడే బేతెస్ద పరిశుద్ధాత్మ మినిస్ట్రీస్ ప్రార్థన మందిరంలో ముందస్తు గ్రాండ్ సెమీ క్రిస్మస్ సెలెబ్రేషన్ సంబరాలకు అందరు ఆహ్వానితులే రెవరెండ్ డాక్టర్ ప్రశాంత్ బెంజిమెన్

రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ నేడే బేతెస్ద పరిశుద్ధాత్మ మినిస్ట్రీస్ ప్రార్థన మందిరంలో ముందస్తు గ్రాండ్ క్రిస్మస్ సెలెబ్రేషన్ సంబరాలలో ప్రతి ఒక్కరూ పాల్గొని దైవ ఆశీస్సులు పొందాలని రెవరెండ్ డాక్టర్ ప్రశాంత్ బెంజిమెన్ తెలిపారు న్యాల్కల్ మండలంలోని రేజింతల్ శివారులో గల క్రీస్తు పురం పులి లోంక బేతెస్ద ప్రార్థన మందిరంలో నిర్వహించు ముందస్తు గ్రాండ్ క్రిస్మస్ సంబరాలలో ప్రతి ఒక్కరూ ఆహ్వానితులే అని తెలిపారు రండి వినండి దీవెనలు పొందండి ఈయొక్క క్రిస్మస్



సంబరాలకు ముఖ్య అతిథిగా వర్తమాన బోధికులు రెవరెండ్ డాక్టర్ సంజయ్ ఏ పాల్ మరియు జీనాపాల్ హాజరు కానున్నారని రెవరెండ్ డాక్టర్ ప్రశాంత్ బెంజిమెన్ తెలిపారు శుక్రవారం సాయంత్రం ఐదు గంటలకు నిర్వహించడం జరుగుతుంది ఈయొక్క సంబరాలలో 180. కేజీల కేక్ కటింగ్ మరియు సాంగ్స్ చిన్నారుల డాన్స్ వివిధ రకాల కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని రెవరెండ్ డాక్టర్ ప్రశాంత్ బెంజిమెన్ తెలిపారు

## అయ్యప్ప మహా పడి పూజ కార్యక్రమంలో పాల్గొన్న డిసిసి ప్రధాన కార్యదర్శి పి.చంద్రశేఖర్ రెడ్డి

నిజాంపేట్ సూర్య మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం లోని నూతన నిజాంపేట్ మండలంలోని బాచేపల్లి గ్రామంలో బుధవారం నిర్వహించిన సామూహిక అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమంలో పాల్గొని ఘనంగా పూజలు నిర్వహించి హారతి తీసుకుని నారాయణఖేడ్ ప్రజలు ఎల్లప్పుడూ బాగుండాలని ఆ అయ్యప్ప స్వామిని కోరుకున్న డిసిసి ప్రధాన కార్యదర్శి పి.చంద్రశేఖర్ రెడ్డి వారి వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాజీ సర్పంచ్ శంకర్ గౌడ్ మాజీ ఎంపీపీ మల్లేశం యూత్ కాంగ్రెస్ నాయకులు శ్రీకాంత్ సందీప్ అయ్యప్ప మాల ధారణ స్వాములు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు



## 50 లక్షల జిహెచ్ఎంసి నిధులతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను పర్యవేక్షించిన కార్పొరేటర్

**నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ నిర్మాణం పూర్తి చేయాలని ఆదేశం.**

పటాన్ చెరు మేజర్ న్యూస్ ; పటాన్ చెరు డివిజన్ పరిధిలోని గౌతం నగర్ కాలనీలో జిహెచ్ఎంసి నిధులు 50లక్షలతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఈరోజు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ పర్యవేక్షించారు ఈ సందర్భంగా అధికారులతో మాట్లాడుతూ నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ,నియమిత సమయంలో రోడ్డు నిర్మాణం పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని కార్పొరేటర్ కాంట్రాక్టరుకు ఆదేశించడం జరిగింది.



# 19న జైహో 2వ జాతీయ సమ్మేళనం



సంగారెడ్డి మేజర్ న్యూస్ : ఈ నెల 19న జరిగే జైహో 2వ జాతీయ సమ్మేళన కార్యక్రమం విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర జై భారత్ ఎస్సీ పోరాట వేదిక అధ్యక్షుడు కాశపాగ ఇమ్మయ్య అన్నారు. అనంతరం ఆయన సమక్షంలో పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జయహో జయహో హిందు, ముస్లిం ఎక్ హలీ, జయహో జయహో సబ్ హిందుస్థానీ ఏక్ హలీ, అనే వేలాది మంది నినాదాలతో నెల్లూరు పట్టణంలోని సమీపా పెన్నానది తీరాన పల్లిపాడు గ్రామంలో 102 సం.ల క్రితం మహాత్మా గాంధీ స్వహస్తాలతో ప్రారంభమైన పినాకిని సత్యాగ్రహ గాంధీ ఆశ్రమంలో అష్ఫాక్ – బిస్మిల్ల అమరత్వ రోజైన 19న దేశ వ్యాప్తంగా పలు రాష్ట్రాల నుంచి విచ్చేస్తున్న ప్రతినిధులతో జైహో 2వ జాతీయ సమ్మేళనం జరుగుతుందని, జాతీయోద్యమ స్ఫూర్తితో జాతిని ఏకం చేసేందుకూ, మతోన్మాదాల్ని నిర్మూలించేందుకూ జాతీయ స్థాయిలో నిర్మాణమౌతున్న మహోద్యమం ఈ జైహో అని తెలిపి, ఈ సమ్మేళనానికి ప్రజలందరూ పెద్ద ఎత్తున తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వేణు గోపాల్, ఇన్సాఫ్ నాయకులు సయ్యద్ అబ్దుల్ సమద్, షేక్ సాబేర్, హ్యూమన్ రైట్స్ నాయకులు అసద్ ఖాన్, ఫాషి సుల్తాన్ మేరజ్ ఖాన్, హస్మి తెలంగాణ దర్గా అసోసియేషన్ సభ్యులు రమేష్, పల్పనూరి శేఖర్, గంగేరి శ్రీనివాస్, నవీన్, పల్లే జయరాజ్, ప్రకాష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## 23 న జిల్లా ప్రజా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం

**: జడ్పీ సీఈఓ శైలేష్**

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; మెదక్ జిల్లా ప్రజా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం ఈ నెల 23 న, ఉదయం 11 గంటలకు ,స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయం లోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేయడం జరుగుతున్నదని, ఈ కార్యక్రమానికి సభ్యులు హాజరవుతారు , కావున జిల్లా అధికారులు ప్రజా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశని కి సకాలం లో హాజరు కావాలని, జెడ్పీ సీఈఓ శైలేష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

## మున్సిపల్ కమిషనర్‌ను కలిసిన అయ్యప్ప భక్తులు



సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్ : సంగారెడ్డి మున్సిపల్ కమిషనర్ సుజాతను అయ్యప్ప స్వామి భక్తులు గురువారం ఆమె కార్యాలయంలో కలిశారు. ఈనెల 16వ తేదీన జరిగే పరమేశ్వర్ గౌడ్ గురుస్వామి 18వ మహా పడిపూజ ఆహ్వాన పత్రికను అందజేశారు. కార్యక్రమంలో గురు స్వాములు జనప్రియ రాజు, నరసింహారెడ్డి, రఘు సత్యనారాయణ, శానిటరీ ఇన్స్పెక్టర్ విజయబాబు, కౌన్సిలర్ విష్ణు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ హయాంలోనూ కబ్జాలేనా...

▶▶ తహసీల్దార్ అశోక్ కుమార్ హస్తంతో అక్రమ నిర్మాణాలు ▶▶ అసైన్డ్ భూములు కొనుగోలు చేసిన నిర్మాణాలు చేపట్టిన చర్యలు తప్పవని తెలిసి ప్రభుత్వానికి సవాల్ విసురుతున్న భూ కబ్జాదారులు ▶▶ ఎస్సీ ఎస్టీ సాగు భూములు కొనుగోలు చేసినందుకు మాజీ మంత్రి మల్లారెడ్డిపై కేసు నమోదు అయిన వ్యవహారం తెలిసిందే ▶▶ అయినా మాకేంటి అంటున్న తహసీల్దార్ భూకబ్జాదారుడు ▶▶ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కీసర మండల పరిధిలోని సర్వేనెంబర్ 316లో ఉన్న సాగు భూములలో యదేచ్ఛగా అక్రమ నిర్మాణాలు వాటికి తోడు కరెంటు మీటర్లు








సిటీ క్రైమ్ మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్రం లో ఉన్న బడుగు బలహీన వర్గాలకు చెందిన పేద మధ్య తరగతి ప్రజలంతా కూడా రాష్టం అభివృాఎద్ధి చెందాలి మార్పు రావాలని కోరుకున్నారు. అలా కోరుకున్న ప్రజల కలను నెరవేర్చేందుకు కాంగ్రెస్ పార్టీ కంకణం కట్టుకుంది పార్టీ కన్న కలలను కాలరాస్తున్న తహసిల్దార్. ఇక పూర్తి వివరాల్లోకి వెళ్తే మేడ్చల్ జిల్లా కీసర మండల పరిధిలోని రాంపల్లి గ్రామపంచాయతీకి అతి సమీపంలో ఉండే పాడు భూములను కబ్జా చేసి నిర్మాణాలు చేస్తున్న కేటుగాళ్లు.. ప్రభుత్వ నియమనిబంధనలు ఉలంగిస్తూ నూతన ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చే విధంగా వ్యవహరిస్తున్న తహసిల్దార్ పై అక్రమాలు చేస్తూ లక్షల కోట్ల రూపాయలు దోచుకుంటున్న రియాల్టర్లపై కఠిన చర్యలు తీసుకోవాలంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన ప్రజాదర్బార్లో ఫిర్యాదు చేస్తున్న గ్రామస్తులు ఏదేమైనాప్పటికీ ప్రభుత్వ అసైన్డ్ భూములలో కేవలం సాగు మాత్రమే చేసుకోవాలి అంతేకానీ కొంతమంది అధికారులను అడ్డం పెట్టుకొని అడ్డదారుల్లో వెళుతూ అక్రమ నిర్మాణాలు చేస్తూ అడ్డంగా సూర్య పత్రికకు దొరికాడు,, రాంపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఉండే 316 సర్వేనెంబర్ కి సంబంధించి పూర్తి స్థలమంత కూడా ప్రభుత్వ స్థలమే స్థలంలో అధికారులను మేనేజ్ చేస్తూ నన్ను ఆపేది ఎవరు అంటూ నిర్మాణాలు చేస్తున్న భూభాకాసురులు. ఇదే అంశంపై స్థానిక కీసర తాసిల్దార్ వివరణ కోరేందుకు సూర్య పత్రిక ప్రయత్నించగా తహసిల్దార్ అందుబాటులోకి రాలేదు. ప్రభుత్వ స్థలంలో వెలుస్తున్న అక్రమ నిర్మాణాలు పక్క ప్రభుత్వ స్థలమంటూ ధరణి పోర్టల్లో చూపిస్తున్న పట్టాదారు పాస్ బుక్


## వైభవంగా అయ్యప్ప పడిపూజ

- హాజరైన ఉప్పల శ్రీనివాస్ గుప్త



హయత్ నగర్ మేజర్ న్యూస్;మన్సూరాబాద్ లోని రాఘువేంద్ర యాదవ్ ఆధ్వర్యంలో 18వ అయ్యప్ప స్వామి మహా పడిపూజ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలోటూరిజం కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త పాల్గొని తీర్థప్రసాదాలు తీసుకొని అయ్యప్ప స్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఈశ్వరమ్మ యాదవ్, బీఆర్ఎస్ పార్టీ నాయకురాలు, కిరణ్ కుమార్ యాదవ్, నాగోల్ యాదవ సంఘం సభ్యులు, అయ్యప్ప స్వాములు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.





## కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలి

### పార్టీ కార్యకర్తలతో జగదీశ్వర్ గౌడ్ సమీక్ష సమావేశం





గచ్చిబౌలి, మేజర్ న్యూస్ : బూత్ స్థాయి నుంచే ప్రతి ఒక్కరూ కష్టపడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృాఎషి చేయాలని శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ అన్నారు .గురువారం గచ్చిబౌలిలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని ఆయా డివిజన్ ల బూత్ కమిటీ సభ్యులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించాలని సూచించారు. శేరిలింగంపల్లిలో కాంగ్రెస్ పార్టీ ప్రతి కార్యకర్త బలోపేతానికి కార్యకర్తలు సైనికుల్లా కష్టపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పి.సురేందర్, రాధాకృాఎష్ణ, రాజు, వెంకటేష్, అనిల్, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కేశవ నగర్ లో పర్యటించిన జగదీశ్వర్ గౌడ్....

గచ్చిబౌలిలోని కేశవనగర్ జగదీశ్వర్ గౌడ్ పర్యటించి స్థానిక ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేశవనగర్ బస్తీ వాసుల ప్రతి ఇంటికి నల్లా కనెక్షన్, కరెంట్ మీటర్లు వచ్చేలా కృాఎషి చేస్తామని బస్తీ వాసులకు జగదీశ్వర్ గౌడ్ హామీ ఇచ్చారు.



## అక్రమ నిర్మాణాలకు నిలయంగా మారిన సీతాఫలమండి



సీతాఫలమండి, మేజర్ న్యూస్: అక్రమ నిర్మాణాలకు నిలయంగా మారిన సీతాఫలమండి డివిజన్లో కుట్టి వెల్లోడి ఆసుపత్రి వెనుకాల వీధిలో పరిమితులను మించి నిర్మాణాలు కొనసాగిస్తున్నారు. ఎక్కడ చూసినా పరిమితులను మించిన నిర్మాణాలు లేకుంటే అక్రమ నిర్మాణాలు అధికారులకు ఎవ్వరు ఫిర్యాదు చేసినా దొంగ సాకులు చెప్పి తప్పుకుంటున్న అధికారులు లేకుంటే ఏ అధికారిని అడిగిన ఆ నాయకుడు చెప్పాడు అంటూ ఫిర్యాదు దారులను బెదరకొడుతూ నిర్మాణదారుల దగ్గర మాత్రం భారీగా డబ్బులు దండుకుంటున్న అధికారులు ఉన్నతాధికారులు మాత్రం ఏమి పట్టనట్టు వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోకుంటే జీహెచ్ఎంసి కమీషనర్ కు ఫిర్యాదు చేస్తామని స్థానికులు అంటున్నారు.

# ప్రతి ఒక్కరూ భగవద్గీతను ఆచరించాలి



పెద్ద శంకరంపేట్.. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక గ్రంథమైన భగవద్గీతను చదివి అనుసరించాలని పెద్ద శంకరంపేట సర్పంచ్ అలుగుల సత్యనారాయణ అన్నారు.. గురువారం పెద్ద శంకరంపేట లోని శ్రీ సరస్వతి శిశు మందిర్ లో ఇస్కాన్ టెంపుల్ అత్తాపూర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రవచనాలు భక్తి భజన కార్యక్రమాల్లో పాల్గొన్నారు.. ఈ సందర్భంగా సర్పంచ్ అలుగుల సత్యనారాయణ వంద మందికి ఉచితంగా భగవద్గీత పుస్తకాలను అందజేశారు.. జీవిత పరమార్థం తెలియజేసేది భగవద్గీత అని.. ప్రతి ఒక్కరూ భగవద్గీతను చదివి తమ జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన పేర్కొన్నారు.. చిన్నప్పటినుండే విద్యార్థులకు రామాయణ మహాభారతం భగవద్గీత ఇతిహాసాలను చదివించడం అలవాటు చేయాలని అన్నారు.. వీటివల్ల విద్యార్థుల్లో క్రమశిక్షణ దేశభక్తి ధర్మరక్షణ నైతిక విలువలు పెంపొందించడం జరుగుతుందన్నారు.. అత్తాపూర్ ఇస్కాన్ టెంపుల్ వారు గ్రామ గ్రామాన హిందూ ధర్మ పరిరక్షణ కోసం ప్రచారం చేస్తూ మహాభారతంలో శ్రీకృష్ణుడు బోధించిన భగవద్గీత గురించి అందరికీ వివరించడం అభినందనీయమన్నారు... ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షులు కోణం విట్టల్ .. శిశు మందిర్ ప్రధానాచార్యులు వీరప్ప.. హిందూ సంఘాల బాధ్యులు సీతారామారావు జైహింద్ రెడ్డి.. ఎర్ర శ్రీహరి శ్రావణ్ కుమార్ సతీష్ గౌడ్ సర్వేశ్వర్ . రవి వర్మ.. శైలేష్.. కాజిపల్లి సంతోష్ కుమార్. గాండ్ల సంగమేశ్వర్.. అధిక సంఖ్యలో యువకులు విద్యార్థులు పాల్గొన్నారు..

# గ్యాస్ అక్రమ రీఫిల్లింగ్ కేంద్రాలపై పోలీసుల తనిఖీలు

- గుట్టు చప్పుడు కాకుండా బొల్లారంలో గ్యాస్ అక్రమ దందా
- ఎన్ని ప్రమాదాలు జరిగినా ఆగని అక్రమ గ్యాస్ రిఫిల్లింగ్ దందా





జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని పలు అక్రమ గ్యాస్ రీఫిలింగ్ కేంద్రాలలో పోలీసులు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు.సీఐ నయీముద్దీన్ ఆదేశాల మేరకు పోలీస్ సిబ్బంది కొత్త బస్టాండ్ బీరప్ప బస్తి పరిసర ప్రాంతాలలో అక్రమ గ్యాస్ రీఫిలింగ్ కేంద్రాలలో తనిఖీలు నిర్వహించి డొమెస్టిక్, కమర్షియల్ గ్యాస్ సిలిండర్లను స్వాధీనం చేసుకున్నారు.గత రెండు రోజుల క్రితం బొల్లారం పారిశ్రామిక వాడలో సంగారెడ్డి ఎస్ పి చెన్నూరు రూపేష్ ఆదేశాల మేరకు జిల్లా ఎస్ఓటి అధికారులు, సివిల్ సప్లై అధికారులతో కలిసి విశ్వసనీయ సమాచారం మేరకు పెద్ద ఎత్తున అక్రమంగా రిఫీలింగ్ దందా చేస్తున్న కేంద్రాలలో దాడులు నిర్వహించి 72 సిలిండర్లను స్వాధీనం చేసుకున్నారు.ఈ వ్యవహారంపై నిఘా పెట్టిన స్థానిక పోలీసులు మరో మారు గురువారం ఉదయం7:45 కొత్త బస్టాండ్ సమీపంలోని బీరప్ప బస్తి సమీపంలో కాలనీలో గ్యాస్ రిఫిల్లింగ్ కేంద్రాలలో తనిఖీలు నిర్వహించి పలు సిలిండర్లను స్వాధీనం చేసుకున్నారు. నిబంధనలకు విరుద్ధంగా గ్యాస్ రీఫిలింగ్ చేపడితే కేసులు నమోదు చేస్తామని నిర్వాహకులకు స్థానిక సిఐ నయముద్దీన్ హెచ్చరించారు.కార్యక్రమంలో పోలీస్ శాఖ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# సాదాసీదాగా నంగునూరు మండల సర్వసభ్య సమావేశం



మేజర్ న్యూస్,నంగునూర్:- నంగునూరు మండల పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని గురువారం ఎంపీపీ జాప అరుణాదేవి అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశానికి జడ్పిటిసి తడిసిన ఉమా వైస్ ఎంపీపీ రేణుక ఎంపీడీవో వేణుగోపాల్ తో పాటు వివిధ గ్రామాల సర్పంచులు ఎంపిటీసీలు పాల్గొన్నారు. సాదాసీదాగా సమావేశం నిర్వహించారు . అటవీ శాఖ ఆర్టీసీ ఆర్ అండ్ బి ఎక్సైజ్ శాఖ మత్స్య శాఖ అధికారులు గైరాజరయ్యారు. మండలంలో 11 ఎంపిటీసీల గాను ఏడుగురు మాత్రమే మండల సభలో ప పాల్గొనగా 24 గ్రామ పంచాయతీల గాను పదిమంది సర్పంచులు మాత్రమే హాజరయ్యారు. సందర్భంగా సర్పంచ్ ల ఫోరం ఉపాధ్యక్షులు తిప్పని రమేశ్ మాట్లాడుతూ పదవి కాలం పూర్తవుతున్న సందర్భంగా అందరికి ధన్యవాదాలు తెలిపారు. గ్రామపంచాయతీలో ప్రజల అవసరాలకు అనుగుణంగా పనులు చేపట్టినప్పటికీ ఉప సర్పంచ్ చెక్ పవర్ మూలంగా అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నామని తెలిపారు. రానున్న రోజుల్లో ఉప సర్పంచ్ కు చెక్ పవర్ లేకుండా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇతరులకు చెక్ పవర్ ఇవ్వడం వల్ల ఆశించిన మేరకు అభివృద్ధి చేయలేకపోతున్నామని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ మగ్ధనీపూర్ ఎంపిటీసీ నితిన్ కుమార్ మాట్లాడుతూ గత ప్రభుత్వం కంటే మెరుగైన పాలన అందించేందుకు తమ వంతు కృషి చేస్తామని తెలుపుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు. గత ప్రభుత్వంలో సహకరించిన మాదిరిగానే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కి అధికారులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటీసీలు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు

# జీజీబీఎస్‌ఈ సిమెంట్ వినియోగాన్ని తగ్గించొచ్చు.





పటాన్ చెరు మేజర్ న్యూస్ : ఉక్కు పరిశ్రమలో ఉప ఉత్పత్తి అయిన గ్రౌండ్ గ్రాన్యులేటెడ్ బ్లాస్ట్ ఫర్నేస్ స్లాగ్ (జీజీబీఎస్)ను వినియోగించి సిమెంట్ వాడకాన్ని 25 నుంచి 70 శాతం వరకు తగ్గించవచ్చని జేఎస్‌డబ్ల్యూ ప్రైవేట్ లిమిటెడ్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ పణ్ముఖ రెడ్డి చెప్పారు. గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీలోని సివిల్ ఇంజనీరింగ్ విభాగం 'అధ్వరస్థంలో మన్నికైన్ట్, స్థిరమైనై, పర్యావరణ హిత కాంక్రీట్ కోసం స్లాగ్ బేస్డ్ ఉత్పత్తి వినియోతంశంపై గురువారం ఆయన ఆతిథ్య ఉపన్యాసం చేశారు.ఓపీసీగా పిలిచే సాధారణ పోర్ట్‌ల్యాండ్ సిమెంట్ వంటి సంప్రదాయ వనరుల లభ్యత క్షీణిస్తున్నందున, భవిష్యత్తు తరాలకు ప్రత్యామ్నాయ సిమెంటేషన్ పదార్థాల అవసరం ఏర్పడిందన్నారు. సిమెంట్ ఉత్పత్తి కాలుష్యానికి దారితీస్తున్నందున, పర్యావరణ పరిరక్షణకు, నిర్మాణ అవసరాలను తీర్చడానికి ఫ్లైయాష్, మెక్రో సిలికా, వరిపొట్టు, జీజీబీఎస్ వంటి ప్రత్యామ్నాయాల అన్వేషణ మొదలైందన్నారు.జీజీబీఎస్ను ఉపయోగించడం ద్వారా థర్మల్ క్రాస్లు, ప్రాజెక్టు ఖర్చు, వేడిని గణనీయంగా తగ్గించడమే గాక కాంక్రీటు నిర్మాణాల మన్నిక పెరిగి, దీర్ఘకాలం దృఢంగా ఉంటాయని పణ్ముఖరెడ్డి చెప్పారు. మట్టి స్థిరీకరణలో కూడా జీజీబీఎస్ క్రియాశీలపాత్ర పోషిస్తోందని, తద్వారా జాతీయ రహదారులు, సబ్వేలలో దీని వినియోగం పెరిగిందన్నారు. గీతం ప్రాంగణంలో ఆయన మొక్కలు నాటి, ఆకుపచ్చ, స్వచ్ఛమైన పర్యావరణ ప్రాముఖ్యతను చాటిచెప్పారు.సివిల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ అఖిలేష్ చేపూరి అతిథిని సత్కరించి, గీతం-జేఎస్ డబ్ల్యూల మధ్య నిరంతర భాగస్వామ్యం కొనసాగాలని అభిలషించారు. ఈ కార్యక్రమంలో సివిల్ ఇంజనీరింగ్, ఆర్కిటెక్చర్ విద్యార్థులు, పలువురు అధ్యాపకులు పాల్గొన్నారు.



# మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలని వినతి



పెద్ద శంకరంపేట మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన పెద్ద శంకరంపేట లో 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రి.. ప్రభుత్వ డిగ్రీ కళాశాల మినీ స్టేడియం మంజూరు తోపాటు అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలని కోరుతూ నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డికి పెద్ద శంకరంపేట సర్పంచ్ అలుగుల సత్యనారాయణ గురువారం వినతి పత్రం సమర్పించారు.. పెద్ద శంకరంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో సరైన వసతులు పడకలు లేకపోవడంతో రోగులు ప్రజలు ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన ఎమ్మెల్యేకు వివరించారు.. మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల లేక విద్యార్థిని విద్యార్థులు దూరప్రాంతాలకు చదువుకోవడానికి వెళ్లి తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు.. వెంటనే పెద్ద శంకరంపేటలో 30 పడకల ఆసుపత్రి ప్రభుత్వ డిగ్రీ కళాశాల మినీ స్టేడియం ఏర్పాటు చేయాలని వారు కోరారు.. .

# అయ్యప్ప స్వామి పూజలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్



అమీన్ పూర్ మేజర్ న్యూస్ ; అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని వివిధ వార్డ్ లో నిర్వహించిన అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమంలో పాల్గొని, ప్రత్యేక పూజలు నిర్వహించిన మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్,కల్పన ఉపేందర్ రెడ్డి, కృష్ణ,బిజిలి రాజు, యూసుఫ్, నవనీత జగదీష్ పాల్గొన్నారు. బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు కొల్లూరు యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాస్థాయి దివ్యాంగుల క్రీడా పోటీల నిర్వహణకు ఏర్పాట్లు చేయాలి

## అదనపు కలెక్టర్ చంద్ర శేఖర్





సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ; అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లాస్థాయిలో దివ్యాంగుల క్రీడా పోటీల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్లోని తన చాంబర్లో దివ్యాంగులకు జిల్లాస్థాయిలో క్రీడా పోటీల నిర్వహణపై మహిళ శిశు దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ, అనుబంధ శాఖల అధికారులతో జిల్లా స్థాయి కోఆర్డినేషన్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడా పోటీలను సంగారెడ్డి పట్టణంలోని అంబేద్కర్ స్టేడియం గ్రౌండ్స్ లో నిర్వహించడానికి ఏర్పాట్లు చేయాలన్నారు. ఇట్టి పోటీలలో ఐదు గేమ్స్ నిర్వహించనున్నట్లు తెలిపారు. జూనియర్ ,సీనియర్ విభాగాలలో పోటీలు ఉంటాయన్నారు. జూనియర్ కేటగిరీలో 10 నుండి 16 సంవత్సరాల వయస్సు వారు, సీనియర్ కేటగిరిలో 17 సంవత్సరాలు, ఆ పై వయస్కులు(బదిరులు, అంధులు, శారీరక, మానసిక వైకల్యంగల దివ్యాంగ మహిళలు, పురుషులు) పాల్గొనవచ్చని తెలిపారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్టేడియంలో క్రీడా పోటీల నిర్వహణకు అవసరమైన స్పోర్ట్స్ మెటీరియల్ అందించడంతోపాటు తగిన ఏర్పాట్లు చేయాలని జిల్లా యువజన, క్రీడల అధికారి రామ్ చందర్ రావుకు సూచించారు. ఇట్టి క్రీడా పోటీలలో దివ్యాంగుల స్వయం సహాయక సంఘాలు, మండల సమాఖ్య,పట్టణ, మండల వికలాంగుల సమాఖ్య, జిల్లా సమాఖ్యల సహకారంతో ఆయా సంఘాలలోని దివ్యాంగులు క్రీడా పోటీలలో పాల్గొనేలా ప్రోత్సహించాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ పిడి శ్రీనివాసరావుకు, మెప్మా పీడీ గీతకు సూచించారు. 10-16 సంవత్సరాల వయస్సు గల దివ్యాంగులైన పాఠశాల విద్యార్థులను ఇట్టి క్రీడా పోటీలలో పాల్గొనేలా ప్రోత్సహించాలని, క్రీడా పోటీల నిర్వహణకు
పి ఈ టి లను డిప్యూట్ చేయాలని విద్య శాఖ అధికారికి సూచించారు. క్రీడా పోటీల నిర్వహణ రోజు సంబంధిత గ్రౌండ్లో డాక్టర్ తో పాటు మెడికల్ టీం ను ఏర్పాటు చేయాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారికి సూచించారు. క్రీడా పోటీల నిర్వహణకు అంబేద్కర్ స్టేడియం గ్రౌండ్స్ లో పూర్తి స్థాయిలో శానిటేషన్ చేయించాలని, తాగునీరు ఏర్పాట్లు చేయాలని మున్సిపల్ కమిషనర్ కు సూచించారు. సంబంధిత క్రీడా పోటీల నిర్వహణ షెడ్యూల్ ఖరారు చేసి ప్రణాళికతో క్రీడా పోటీలు నిర్వహించాలని, అదేవిధంగా క్రీడాకారులకు భోజన ఏర్పాట్లు చేయాలని డి డబ్ల్యు ఓ కు సూచించారు. నెహ్రూ యువ కేంద్రం, డిగ్రీ కళాశాలల వారికి, యువజన సంఘాల వారికి క్రీడా పోటీల నిర్వహణ సమాచారాన్ని తెలియజేయాలని సూచించారు. క్రీడా పోటీలు సజావుగా విజయవంతంగా జరిగేలా అందరూ సమన్వయంతో పనిచేయాలని కోరారు. ఈ సమావేశంలో డి డబ్ల్యూ ఓ సంధ్యారాణి, డి ఆర్ డి ఓ శ్రీనివాసరావు, డిఇఓ వెంకటేశ్వర్లు, యువజన క్రీడల అధికారి రామచందర్ రావు, డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ గాయత్రీ దేవి, మెప్మా పీడీ గీత, మున్సిపల్ కమిషనర్ సుజాత, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్పీని కలిసిన టీఎన్జీవో సభ్యులు



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ; టీఎన్జీవో సంఘం తరపున టీఎన్జీవో .ఎం.డి.జావిద్ అలీ అధ్యక్షతన జిల్లా సూపరింటిండెంట్ ఆఫ్ పోలీస్ సంగారెడ్డి .రూపేష్ ఐపీఎస్ ని కలసి ఎన్నికలు విజయవంతంగా నిర్వహించినందుకు శుభాకాంక్షలు తెలపడం జరిగింది, అలాగే 2024 డైరీ ముద్రణ కోసం యస్.పి సంగారెడ్డి సందేశాన్ని కోరడం జరిగింది. జిల్లాలో ఉన్నటువంటి టీఎన్జీవోస్ భవనాలను మరియు టీఎన్జీవోస్ ఆస్తులను కాపాడాల్సిందిగా కోరిన వెంటనే యస్.పి సంగారెడ్డి సానుకూలంగా స్పందించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో టీఎన్జీవో జిల్లా కార్యదర్శి వి.రవి అసోసియేట్ అధ్యక్షులు కసిని శ్రీకాంత్, పి.వెంకట్ రెడ్డి, కోశాధికారి శ్రీనివాస్, కేంద్ర సంఘం మహిళా కార్యదర్శి నిర్మలా రాజకుమారి, కేంద్ర సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ ఖాజా గౌస్ హష్మీ , విజయ్, శ్రీనివాస్, కొండల్, సుధామణి తదితరులు పాల్గొన్నారు.

# నేడు అయ్యప్ప స్వామి మహా పడిపూజ

## స్వాములు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు విజయవంతం చేయగలరు గురు స్వామి నాగేందర్ గౌడ్.



గుమ్మడిదల మేజర్ న్యూస్ ప్రతినిధి ; నేడు బొంతపల్లి అయ్యప్ప స్వామి దేవాలయంలో 33వ అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమం ఉంది.. ఉదయం 6 గంటలకు గణపతి హోమం, మధ్యాహ్నం 1 గంటలకు అన్నదాన కార్యక్రమం అలాగే సాయంత్రం 7 గంటలకు అరుణ్ గురు స్వామి పర్యవేక్షణలో బారాది నాగభూషణం గురుస్వామి మరియు నాగేందర్ గౌడ్ గురు స్వామి ఆధ్వర్యంలో దివ్య మహా పడిపూజ కార్యక్రమం ఉంటుంది కావున భక్తులందరూ అధిక సంఖ్యలో విచ్చేసి తీర్థప్రసాదాలు స్వీకరించగలరు. ఇట్లు వీరభద్ర అయ్యప్ప సాయి సేవాసమితి.,

# అయ్యప్ప మహా పడి పూజ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే





నిజాంపేట్ సూర్య మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం లోని నూతన నిజాంపేట్ మండలంలోని బాచేపల్లి గ్రామంలో బుధవారం నిర్వహించిన సామూహిక అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమానికి హాజరై ప్రత్యేక పూజలు చేసి హారతి తీసుకుని నారాయణఖేడ్ ప్రజలు ఎల్లప్పుడూ బాగుండాలని కోరుకున్న మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి వారి వెంట సర్పంచ్ బాప్ సేటు మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు దుర్గారెడ్డి పిఏసిఎస్ చైర్మన్ సంగారెడ్డి మాజీ వైస్ ఎంపీపీ అంజి రెడ్డి అయ్యప్ప మాల ధారణ స్వాములు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు

# 16న శిక్షణ కార్యక్రమం

## : సివిల్ జడ్జి జె.హనుమంతరావు.

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ; పోలీస్ అధికారులు,జువెనైల్/శిశు సంక్షేమ అధికారులకు,సంగారెడ్డి జిల్లాలోని స్పెషల్ జువెనైల్ పోలీస్ యూనిట్స్ మెంబర్లకు,మరియు ఇతర స్టేక్ హోల్డర్లందరికి ఈనెల 16న శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా న్యాయ సేవాదికార సంస్థ సెక్రటరీ కం సీనియర్ సివిల్ జడ్జి జె.హనుమంతరావు గురువారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. డిసెంబర్ 16న ఉదయం 10 గంటలకు ప్రిన్సిపల్ జిల్లా మరియు సెషన్స్ జడ్జి కం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ అధ్యక్షతన కోర్ట్స్ కాంప్లెక్స్ లోని కాన్ఫరెన్స్ హాల్లో శిక్షణా కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆ ప్రకటనలో తెలిపారు.



# 6,7వ తేదీలలో శ్రీ బండల మల్లన్న స్వామి వారి జాతర.

## : ఏర్పాట్లు పరిశీలించిన కార్పొరేటర్

పటాన్ చెరు మేజర్ న్యూస్ ; వచ్చే నెల జరగనున్న మల్లన్న స్వామి వారి జాతర సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో పాల్గొన్న కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్. పటాన్ చెరు డివిజన్ పరిధిలోని ఆల్విన్ కాలనీలో గల శ్రీ బండల మల్లన్న స్వామి వారి జాతర తేదీల ఖరారు మరియు ఉత్సవ నిర్వహణ కొరకు ఈ రోజు స్వామి వారి ఆలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్ పాల్గొనడం జరిగింది. వేద పండితులు,పెద్దలతో చర్చించిన అనంతరం స్వామి వారి జాతర వచ్చే నెల జనవరి 6,7వ తేదీలలో నిర్వహించాలని నిర్ణయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కృష్ణ యాదవ్, మల్లేష్ యాదవ్ ,గోపాల్ , సత్యనారాయణ , ఆలయ పండితులు తదితరులు పాల్గొన్నారు.

# విఎన్ఆర్ విజెఐఈటిలో ఘనంగా ఆరంభమైన కన్వర్జెన్స్, ఎకఫీచో








నిజాంపేట్ మేజర్ న్యూస్ :విఎన్ఆర్ విజ్ఞానజ్యోతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో కనవర్జెన్ 2కె 23ఆర్ పేరట సంకేతికోత్సవం ఎక ఫీచో 6.0 పేరట సమారంభకోత్సవం ఒకే వేదికపై గురువారం ప్రారంభమయ్యాయి. ఈ సవగత్ క్సరోక్రమానికి ముఖ్య అతిథులుగా ఎన్.ఆర్.ఎస్.సి ఉపసంచాలకులు జి. ఉమాదేవి, మంత్ర4చేంజ్ సంచాలకులు శ్రీరామ్ చెముటూరి విచ్చేయగా విజ్ఞానజ్యోతి సంస్థ తరవున ఉపాధోక్షులు కోడె దుర్గా ప్రసద్ పాల్గొన్నారు. విఎన్ఆర్ విజ్ఞానజ్యోతి కళాశాల పూర్వ విద్యార్థి కూడా అయిన ముఖ్య అతిథి శ్రీరామ్ మాట్లాడుతూ దేశ జనాభాలో కేవలం 10 శాతం మంది మాత్రమే పట్టభద్రులని, తగ్గిన 90 శాతం సమాజాన్ని అభివృద్ధి చేయాల్సిన బాధ్యత ఈ 10 శాతం మంది మీదనే ఉంటుందని అభిప్రాయపడ్డారు. తమ మంత్ర4చేంజ్ సంస్థ ద్వారా దీక్ష పాఠ్యపుస్తకాలలో క్యూఆర్ కోడ్ వంటి విద్యారంగంలో విప్లవాత్మకమైన మార్పులకు సామాజికాభివృద్ధికి చేస్తున్న సేవల గురించి వివరించారు. మరొక అతిథి ఉమాదేవి మాట్లాడుతూ ఇస్రో సంస్థ స్థాపించిన విక్రమ్ సారాభాయ్ దార్శనికత ద్వారానే భారత దేశ ప్రగతి నేడు అంతరిక్షానికి చేరిందని, నూతన ఆవిష్కరణ వైపు సాగుతుంటేనే సాంకేతికాభివృద్ధి సాధ్యమని అభిప్రాయపడ్డారు. విద్యార్థులు దీక్షతో సడలిని పట్టుదలతో తమ లక్ష్యాలను సాధించాలని ఉద్భవించారు. విజ్ఞానజ్యోతి ఉపాధ్యక్షులు కోడే దుర్గాప్రసాద్ మాట్లాడుతూ ప్రాచీన కాలంలోనే ఎన్నో రంగాల్లో అభివృద్ధి చెందిన మన దేశంలో మళ్లీ పలు రంగాల్లో అపారమైన అభివృద్ధి కనిపిస్తోందని, కలిసికట్టుగా పనిచేసే దృక్పథంతోనే మరింత అభివృద్ధి సాధ్యమని వివరించారు. కళాశాలలోని విద్యార్థి పురోగతి డీన్ డాక్టర్ వై.పద్మసాయి, సంచాలకులు డాక్టర్ బి చెన్నకేశవరావు, ప్రధానాధ్యాపకులు డాక్టర్ సి డి నాయుడు, ఎన్ఫీచో సమన్వయకర్త, విజె హబ్ మేనేజర్ డాక్టర్ చక్రవర్తుల కిరణ్ లు మాట్లాడుతూ విద్యార్థులు అవకాశాలని అందివుచ్చుకొని, తగిన సాంకేతిక ఫలాలను పొందుతూ కళాశాలలో నవకల్పన కోసం కల్పించిన సౌకర్యాలను వాడుకుంటూ కేవలం ప్రాంగణ నియామకాలే కాక అంకుర సంస్థల స్థాపన వైపుకి అడుగులు వేయాలని సూచించారు. ఈ రెండు ఫెస్టులలో విద్యార్థులలో సృజన వెలికి తీసే పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ టెక్నికల్ సింపోజియం, ఆంత్రప్రెనార్షిప్ ఫెస్ట్ ల సావనీరులను ఈ సందర్భంగా విడుదల చేశారు. కళాశాలలోని నృత్యతరంగ్ శాస్త్రీయ నృత్య సమితి విద్యార్థులు స్వాగతం నృత్యంతో ఆహుతులను అలరించారు



# మన ఇల్లే మనకు ఆనందాల హరివిల్లు : ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



దుండిగల్ మేజర్ న్యూస్ : ప్రేమను పంచుకోవడానికి, సంతోషంగా గడపడానికి, విశ్రాంతి తీసుకోవడానికి గృహం కంటే మంచి ప్రదేశం ఏదీ ఉండదని, మన ఇల్లే మనకు స్వర్గమని ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంభీపూర్ రాజు అన్నారు. గురువారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం మల్లంపేట్ లీఫ్ గేటెడ్ కమ్యూనిటీలో జరిగిన బాచుపల్లి 17వ డివిజన్ కార్పొరేటర్ ఆగం రాజు నూతన గృహప్రవేశానికి ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంభీపూర్ రాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా పూజలు చేసిన ఎమ్మెల్సీ వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపిన ఎస్. ముజీబ్‌హుస్సేనీ



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃటి.ఎన్.జి.ఓ.హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు,తెలంగాణ రిజిస్ట్రేషన్ శాఖ చైర్మన్ డా. సయ్యద్ మజీదుల్లా ముజీబ్‌హుస్సేనీ గురువారం రాష్ట్ర సచివాలయంలో ప్రత్యేకంగా రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని మర్యాద పూర్వంగాకల్సి పుష్పగుచ్ఛం అందజేసి శుభకాంక్షలు తెలియజేశారు. అనంతరం ముజీబ్‌హుస్సేనీ విలేకరులతో మాట్లాడుతూ ఎల్లప్పుడు రిజిస్ట్రేషన్ శాఖ పక్షాన వారి అడుగుజాడల్లో నడుస్తామని, రాబోయే బంగారు తెలంగాణ అభివృద్ధిలో తమవంతు ఉద్యోగులు మరింత ఉత్సాహంతో పనిచేస్తారని ఆయన తెలిపారు.

## పోర్న్ నూడె చిత్రాలను డౌన్‌లోడ్ చేసి,మహిళల ఇన్‌స్టాగ్రామ్‌కు పంపి బ్లాక్‌మెయిల్ చేస్తున్న నిందితుడి అరెస్టు

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃనీలి చిత్రాలను డౌన్‌లౌడ్‌చేసి, వాటిలోనున్న ఫోటోలను మార్చి,తెలిసిన మహిళల ఇన్‌స్ట్రాగ్రామ్‌కు పంపించి,వారిని మానసికంగా ఇబ్బందులకు గురిచేయడమేగాక,వారిని డబ్బులను ఇవ్వాలంటూ బ్లాక్‌మెయిల్ చేస్తున్న ఓ నిందితుడిని నగర హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్టుచేసి, గురువారం అతన్ని రిమాండ్‌కు పంపారు. ఈ కేసుకు సంబంధించి హైదరాబాద్ డి.డి. సి.సి.ఎస్. జాయింట్ కమీషనర్ డా. గజారావు భూపాల్ తెలిపిన వివరాల ప్రకారం.....నవంబరు,23వ తేదిన ఓ బాధిత మహిళా తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో నీలి చిత్రాలను డౌన్‌లైడ్‌చేసి,వాటిలోనున్న ఫోటోలను మార్ఫింగ్‌చేసి,తన ఫోటోలను పంపించి, తనకు డబ్బులు ఇవ్వాలని,లేనిచో, మార్ఫింగ్ చేసిన ఫోటోలను పోర్న్ హబ్‌లో ఏక్కిస్తానంటూ బ్లాక్ చేస్తున్నట్లు నగర డి.డి.సి.సి.ఎస్. జాయింట్ కమీషనర్ కార్యాలయంలో లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఫిర్యాదును అందుకున్న పోలీసులు కేసును ఓ ఛాలెంజ్‌గా తీసుకుని,విచారణను చేపట్టారు. బాధిత మహిళా ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్న సెల్‌ఫోన్‌పై నిఘా ఉంచి, ఏట్టకేలకు నిందితుడిని ఆచూకిని తెలుసుకున్నారని ఆయన చెప్పారు. బాధిత మహిళ ఇన్‌స్టాగ్రామ్ ఖాతాకు మార్ఫింగ్ చేసిన నీలి చిత్రాల ఫోటోలను పంపిన హుస్సేనీఆలంకు చెందిన మనీష్ వర్మను పట్టుకుని,అతనిమీద క్రైమ్ నెం 2674/2023 యు/సెక్షన్ 67ఎ ఐటి యాక్టు అండ యు/సెక్షన్ 345 (డి ),469,506,509 ఐపిసికింద కేసు నమోదు చేసి,అతన్ని అరెస్టుచేసి రిమాండ్‌కు తరలించినట్లు జాయింట్ కమీషనర్ డా. గజారావు భూపాల్ తెలిపారు. ఈ దాడి కేసు సైబర్ క్రైమ్ డి.సి.పి. డి. కవిత పర్యవేక్షణలో సైబర్ క్రైమ్ ఏ.సి.పి. డి. పద్మ ఆధ్వర్యంలో ఇన్‌స్పెక్టర్ పద్మ కేసును ధర్యాప్తు చేస్తున్నారు.

# చెత్త వేయకుండా ఎవరో దేశద్రోహి జాతీయ జెండాను వైర్ల నెట్‌కు కట్టాడు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃఅది సాక్షాత్తూ పాత నగరంలోని రాష్ట్ర హైకోర్టు గేట్ నెం.6 ఏదురుగానున్న రోడ్డు మార్గం. ఆ మార్గంలోనే ఓ ప్రార్థన మందిరంకు వెనుకవైపున రోడ్డు ,బర్రెల దొడ్డి సమీపంలోగల ప్రధాన రోడ్డు ప్రక్కన స్థానికులు తరచుగా చెత్తను పడవేస్తుండడంతో ఏవరో దేశద్రోహి ఏకంగా జాతీయ జెండాను ఆకుపచ్చ రంగు వైర్ల నేట్‌కు మధ్యలో జాతీయ జెండాను కట్టి ఉంచారు. ఆ దేశద్రోహి ఉద్దేశ్యం ఏమిటంటే,చెత్తను పడవేసే ప్రాంతంలో జాతీయ జెండాను ఉంచితే, ఏవరుకూడ మరోసారి ఈ ప్రాంతంలో చెత్తను వేయరనే గొప్ప ఆలోచనతోనే ఈ పనికి ఒడిగట్టినట్లు తెలుస్తోంది. అయినా చాలా మంది ప్రార్థన మందిరాల సమీపంలోగల గోడలకు దేవుడికి సంబంధించిన గుర్తులను వేస్తుంటారు. అయితే ఇక్కడమాత్రం అందుకు భిన్నంగా ఏకంగా జాతీయ పతాకం ప్రతిష్టను మంటగలిపేవిధంగా చెత్త వేయకుండ జాతీయ జెండాను వైర్ల జాలీకి కట్టి, రోడ్డుమీద నిలబెట్టి,జాతీయ పతాకాన్ని అగౌరవపరిచారు. అయినా స్వాతంత్ర్య దినోత్సవ స్వర్ణోత్సవాన్ని పురస్కరించుకుని భారతదేశ ప్రధాని నరేంద్ర మోడి గత ఏడాది ప్రతి ఇంటా జాతీయ పతకాన్ని ఏగురవేయాలని పిలుపు ఇవ్వడంతో, అప్పట్లో దేశ మంతటా జాతీయ పతాకాలు ఇళ్ళమీద నిత్యం రెపరెపలాడాయి. రాను రాను రాజు గుర్రం గాడిదగా మారినట్లుగానే, గత కొంత కాలంగా జాతీయ పతాకం నడి రోడ్లమీద,నడి బజార్లో గాలికి,వర్షాలకు ఏగిరిపోయి, వర్షానికి తడిసిపోయి అక్కడక్కడ పడిపోయినట్లు దర్శనమిచ్చాయి. భారీ జాతీయ పతాకాలను కొందరు చలికి కప్పుకోడానికికూడ వాడుకున్న దాఖలాలుకూడ ఉన్నాయి. గతంలో జాతీయ జెండాలు కేవలం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల రోజు,గణతంత్ర దినోత్సవ రోజుల్లోనే అదికూడ సాయంత్రం 6.00 గంటలలోపే ఏగురవేసిన జాతీయ పతాకాలను ఏట్టి పరిస్థితుల్లోనే తొలగించే సాంప్రదాయం ఉండేది. దాంతో దేశ ప్రజలకుకూడ జాతీయ పతాకంపట్ల ఎంతో భయం ఉండేది. కాని గత ఏడాది కాలంనుంచి జాతీయ జెండాలకు తీవ్ర అవమానం కలుగుతున్నాయి. ఏది ఏమైనా భారత జాతీయ త్రివర్ణ పతాకం నడిరోడ్డుమీద చెత్తపడేయకుండా ఉండేందుకు జాతీయ జెండాలను ఏర్పాటు చేయడం ఎంతో సిగ్గుచేటు. పరిస్థితి ఇలాగే ఉంటే,రాబోవు కాలంలో జాతీయ జెండాలను మరింత అవమానం కలిగే అవకాశం ఉంది. ఇప్పటికైనా భారతదేశ పౌరుల్లారా.... ఇప్పటికైనా జాతీయ పతకాలను అవమానకరంగా ఏక్కడ పడితే అక్కడే రోడ్లమీద, నిలువ నీడకోసం వాడకుండా,జాతీయ జెండాపట్ల దేశభక్తిని పెంపొందించుకోవల్సిన కనీస బాధ్యత ప్రతి పౌరుడిమీద ఉంది. భారతదేశంలో జాతీయ పతకాలు అవమానంపాలు కాకుండ ఉండేందుకు కేంద్ర ప్రభుత్వం కఠినమైన చట్టాన్ని తీసుకువచ్చి,వాటిని ఎంతో పకడ్బందిగా అమలుచేస్తేనే, మరోసారి ఏవరుకూడ జాతీయ జెండాను అవమానపరిచేందుకు ఏలాంటి సాహసం చేయడానికి వీలు ఉండదు. ఇప్పటికే కొందరు మహానుభావులు పార్టీల ముసుగులో జాతీయ పతాకానికి సాల్యూట్ కొట్టనివారుకూడ దేశంలో కొందరు ఉండడం ఎంతో సిగ్గుచేటు. అందుకే కేంద్ర ప్రభుత్వం కొత్తగా జాతీయ జెండా ప్రతిష్టకు ఏలాంటి భంగంకలుగకుండా ఉండేందుకుగాను పకడ్బందిగా కఠినమైన చట్టాలను తీసుకురావల్సిన అవసరం ఎంతో ఉందని పలువురు స్వాతంత్ర్యసమరయోధులు, మేధావులు, దేశభక్తులు అభిప్రాయపడుతున్నారు.

# ఘనంగా వేమన గ్రంథాలయం శత వార్షికోత్సవం..



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః శ్రీవేమన ఆంధ్ర భాషానిలయం శతాబ్ది ఉత్సవాలు, జస్టిస్ కొండా మాధవరెడ్డి శతజయంతిసందర్భంగా గ్రంథాలయ శాఖ ఆధ్వర్యంలో ఏపీ కళాశాల ఆడిటోరియంలో జరిగింది.ముఖ్యఅతిథిగా హాజరైన కసిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ పుస్తకం మస్తకం అయితే గ్రంథంలో ఉన్న జ్ఞానాన్ని తెలుసుకుంటారని మనసు మురికిని పోగొట్టాలంటే మనసును జ్ఞానంతో పరశుద్ధం చేయాలన్నారు. అలాంటి జ్ఞానాన్ని గ్రంథాలు ఇస్తాయని అన్నారు. మహాకవి డా.సి.నా.రే బుక్ కల్చర్ తగ్గిపోయి లుక్ కల్చర్ పెరిగి పోయిందనేవారని కసిరెడ్డి ఉదహరించారు. సురవరం ప్రతాపరెడ్డి నాడు రెడ్డి హాస్టల్ గ్రంథాలయంలో ప్రభుత్వం నిషేదించిన'ద ఫస్ట్ వార్ ఆఫ్ ఇండపెండెన్స్'అనే గ్రంథాన్ని ఉంచారని తెలపారు.అక్షరాన్ని జ్ఞానంగా మార్చుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆచార్య. కే.రామచంద్రారెడ్డి సభాధ్యక్షత వహించారు. కరస్పాండెంట్ డాక్టర్ గౌతమి ,కొండ కుటుంబసభ్యులు,ఏవీ కళాశాల కార్యవర్గ సభ్యులు ,ఏవీ కళాశాల కార్యవర్గసభ్యులు, స్నాతకోత్తర సంచాలకులు డా.ఎం.భగవంత్‌రెడ్డి ,ప్రిన్సిపాల్ ఏవీ కళాశాల డాక్టర్ సీహెచ్ రాజలింగం,లా కళాశాల ప్రిన్సిపాల్ కే.జైపాల్‌రెడ్డి, సమన్వయ కర్తలు రవీందర్, ప్రతిభ,కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. డాక్టర్ చేగోని రవికుమార్ మాట్లాడుతూ తెలుగు ప్రజల భాష స్థితిగతుల గురించి గ్రంథాలయాలు ప్రారంభం కావడానికి దోహదమయ్యాయి..తెలుగు భాష ఉనికిని కోల్పోపతున్న సమయంలో ఐక్యత,నిజాంకు వ్యతిరేకంగా చేపట్టే చర్యలకు అనుగుణంగా గ్రంథాలయాలు ఏర్పడ్డాయని అన్నారు.1923 అక్టోబర్‌లో ప్రారంభమైన వేమన గ్రంథాలయం 40మంది సభ్యులతో కొండ వెంకట రంగారెడ్డి ప్రారంభించారని ప్రారంభించారని సభ్యులందరూ ప్రతినెల మూడవ శుక్రవారంవీధి వీధి తిరుగుతూ పుస్తకాలను ,చందాలను సేకరించేవారనిఅన్నారు.గ్రంథాలయ 40మంది సభ్యులతో 5గురు మహిళాసభ్యులు ఉండేవారని వారిలో చే కూరి లక్ష్మమ్మ తన గాజులను గ్రంథాలయానికి ఇచ్చారని చెప్పారు. అప్పటి పత్రికలైన మీజాన్,సుజాత వంటి పత్రికలు ఇప్పటికీ గ్రంథాలయంలో ఉన్నాయని అన్నారు.రాంచందర్ మాట్లాడుతూ కొండ వెంకట రంగారెడ్డి ప్రజాకవి వేమన సాహిత్యం పట్ల అభిమానంతో వేమన గ్రంథాలయాన్ని ఏర్పాటు చేశారని ఏవీ విద్యాసంస్థల తో పాటు మెడికల్ కాలేజీ కూడా స్థాపించాలని అనుకున్నారని చెప్పారు. గ్రంథాలయంలో మహిళలకు ప్రత్యే వసతులు ఉన్నాయని అన్నారు. గ్రంథాలయాలు మానవులకు దీపాల వంటివని పేర్కొన్నారు. అయాచితం శ్రీధర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర విముక్తి గురించి తెలుసుకోవడానికి తెలంగాణ ఉద్యమానికి సంబంధించిన గ్రంథాలను చరిత్రకు సంబంధించిన గ్రంథాలను చదవాలని చెప్పారు.గూగుల్ సమాచారం హోటల్ భోజనం వంటిదని పుస్తక సమాచారం అమ్మభోజనమని వంటిదని అన్నారు.తెలంగాణ విముక్తపోరాటంలో గ్రంథాలయాలు చాలా తోడ్పడ్డాయని గ్రంథాలయాలపై దాడి జరుగుతున్న సమయంలో గ్రంథాలను తీసుకుని అడవికి వెళ్ళి కాపాడుకునేవారని అన్నారు.ఎం.లక్ష్మణరావు మాట్లాడుతూ గ్రంథాలయాలు కమ్యూనిటీ సెంటర్ వంటివని అన్నారు . ఈనాటి గ్రంథాలయలలో ఆధునిక టెక్నాలజీ పెంచుకుని గ్రంథాలయాలు విద్యార్థులకు ఉపయోగపడేలా చూడాలని ప్రభుత్వాన్ని ఆయన కోరారు.

# సీలింగ్ ఫ్యాన్ మార్కెట్‌లో బిఎల్‌డిసి ఫ్యాన్

## బ్లూ- కాలర్ ప్రొఫెషనల్స్‌కు నైపుణ్యం కల్పించాలని లక్ష్యం పెట్టుకున్న సంస్థ




హైదరాబాద్,(మేజర్ న్యూస్ ప్రతినిధి): భారతదేశంలోని బిఎల్ డిసి మార్గదర్శకులైన సూపర్ ఫ్యాన్, భారతదేశంలోని దక్షిణాది రాష్ట్రాల్లోని 3000 మంది బ్లూకాలర్ నిపుణుల నైపుణ్యాన్ని పెంపొందించడానికి కెపాసిటీ–బిల్డింగ్ వర్క్ షాప్ లను పరిచయం చేయడానికి సంపూర్ణ పరిశ్రమ–మొదటి చొరవను తీసుకుంది.బిఎల్ డిసి అభిమానుల కోసం విస్తరిస్తున్న మార్కెట్ డిమాండ్లను తీర్చడానికి, శ్రామిక శక్తి యొక్క నైపుణ్యాలను మెరుగుపరచడానికి వర్క్ షాప్ రూపొందించబడ్డాయని కంపెనీ ప్రకటించింది .బిఎల్ డిసి ఫ్యాన్ల నిర్వహణ,ఆపరేషన్ సర్వీసింగ్ లో అవసరమైన నైపుణ్యంతో సాంకేతికనిపుణులు /ఎలక్ట్రీషియన్లకు అవగాహన కల్పించడానికి, సూపర్ ఫ్యాన్ లోని బిఎల్ డిసి మోటార్ ఫ్యాన్ నిపుణుల మార్గదర్శక బృందం ద్వారా..ఈ కార్యక్రమం దశలవారీ విధానంలో నిర్వహించ బడుతుంది. భారతదేశపు మొట్టమొదటి సూపర్ ఎనర్జీ ఎఫిషియెంట్ సీలింగ్ ఫ్యాన్ ను ప్రారంభించి ,సీలింగ్ ఫ్యాన్ పరిశ్రమ లోని బిఎల్ డిసి విభాగం లో వృద్ధికి సంబంధించిన పర్యావరణ వ్యవస్థను రూపొందించింది. సూపర్ ఫ్యాన్ 11వ వార్షికోత్సవం నేపథ్యంలో ఈ కార్యక్రమం చేపట్టింది. బిఈఈ స్టార్ లేబులింగ్ తప్పనిసరి అయినందున మొత్తం భారతీయ సీలింగ్ ఫ్యాన్ మార్కెట్ లోని బిఎల్ డిసి ఫ్యాన్ సెగ్మెంట్ ఘాతాంక వృద్ధికి కట్టుబడి ఉంది. మోటార్–ఆధారిత ఫ్యాన్లు 5 స్టార్–రేటెడ్ కేటగిరీలో అందుబాటులో ఉన్న ఫ్యాన్లు మాత్రమే, అత్యుత్తమ పనితీరుతో పాటు వారి స్వంత పొదుపు కోసం మన పర్యావరణం పట్ల ఆందోళన కలిగించే శక్తి సామర్థ్య ఉపకరణం కోసం.. వినియోగదారుల మధ్య అనుబంధం క్రమంగా పెరగడం.అత్యుత్తమ ఎయిర్ డెలివరీ దీర్ఘకాలంలో శక్తి ఖర్చుల యొక్క అద్భుతమైన పొదుపుకారణం గా..మార్కెట్ లోని ఆటగాళ్ల సంఖ్య సాధారణ వాటి నుండి బిఎల్ డిసి అభిమానుల వైపు క్రమంగా ఆకర్షితులైన వినియోగదారుల సంఖ్య పెరిగింది. ది ఇంటర్నేషనల్ మార్కెట్ అనాలిసిస్ రీసెర్చ్ అండ్ కన్సల్టింగ్ గ్రూప్ (ఐఎంఎఆర్సి గ్రూప్) ప్రకారం భారతీయ బిఎల్ డిసి ఫ్యాన్ మార్కెట్ 2.6% శాతం సిఎజీఆర్ వద్ద పురోగమిస్తోంది. ఈ కార్యక్రమం బిఎల్ డిసి అభిమానుల యొక్క సరైన జ్ఞానంతో పరిశ్రమలోని ఎనేబుల్స్ (సాంకేతిక నిపుణులు)శక్తివంతం చేస్తుంది. తద్వారా వేగంగా అభివృద్ధి చెందుతున్న మార్కెట్ కోసం నైపుణ్యం కలిగిన వర్క్ఫోర్స్ ను నిర్ధారిస్తుందని.. వెర్స డ్రైవ్స్ ప్రైవేట్ లిమిటెడ్ లో సూపర్ ఫ్యాన్ యొక్క సిఈఓ డాక్టర్ మయూర్ సుందరరాజన్ అన్నారు.

## 25 నుంచి హెచ్ పి ఎస్ స్టార్ట్ ఎక్స్ ఎంట్రప్రెన్యూర్షిప్ సమ్మిట్

బంజారాహిల్స్, మేజర్‌న్యూస్ ః హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఈనెల 25 నుంచి రెండు రోజులపాటు హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ స్టార్ట్ ఎక్స్ ఎంట్రప్రెన్యూర్షిప్ సమ్మిట్ నిర్వహించనున్నట్లు తెలిపింది. ఈ మేరకు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ సొసైటీ ప్రెసిడెంట్ గుస్తీ జె నోరియా మాట్లాడుతూ.. బేగంపేట్ లోని హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ నిర్వహించే రెండు రోజుల స్టార్టప్ సమ్మిట్లో పూర్వ విద్యార్థుల స్టార్టప్లకు మెటా, యూట్యూబ్, స్విగ్గి మెంటార్ చేయనున్నారని తెలిపారు. ఈవెంట్ 300 కంటే ఎక్కువ వ్యవస్థాపకులను కలిగి ఉండి30 స్టార్టప్లను హైలైట్ చేస్తుందని అన్నారు. 25 స్పీకర్ల నుండి ప్రెజెంటేషన్లను కలిగి వుంది 10 పిచ్లను ప్రదర్శిస్తుందని తెలిపారు. 2000 మందికి పైగా ఈ కార్యక్రమానికి హాజరవుతారని అన్నారు.వినూత్న పరిష్కారాల ద్వారా విజయవంతమైన, ప్రభావవంతమైన వెంచర్లకు అవసరమైన సాధనాలను అందిస్తూ అంతర్దృష్టులతో పారిశ్రామికవేత్తలు, విద్యార్థులను శక్తివంతం చేయడానికి మాస్టర్క్లాస్లను కూడా ఈ శిఖరాగ్ర సదస్సులో ఉన్నాయని అన్నారు. సృజనాత్మక సమస్య పరిష్కార పద్ధతుల ద్వారా తాదాత్మ్యం, సహకారం, ఆలోచనలను రూపొందించడం వంటివి ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని తెలిపారు.ఐదు నిమిషాల స్పీడ్ నెట్వర్కింగ్ సర్కిల్ విభిన్న రంగాలకు చెందిన మెంటార్లు, ఆలోచనా నాయకులకు ఆలోచనలను ఇచ్చిపుచ్చుకోవడానికి ఔత్సాహిక ఈగల్స్ జతకట్టడానికి హెచ్ పి ఎస్ కమ్యూనిటీకి అందించడానికి, భవిష్యత్ విజయ గాథలకు దోహదపడేలా వారిని ప్రేరేపించడానికి సహాయపడుతుందని తెలిపారు. సర్కిల్లు వ్యవస్థాపకత, ప్రదర్శన కళలు మరియు సాంకేతికతకు అంకితం చేయబడతాయని అన్నారు.



అసెంబ్లీ స్పీకర్‌గా ఎన్నికైన గడ్డం ప్రసాద్ కుమార్‌కు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.

## వరంగల్లోని మహాత్మా గాంధీ మెమోరియల్ హాస్పిటల్లో నోవో నార్డిస్క్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ 10వ 'సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్'



హైదరాబాద్, మేజర్ న్యూస్: భారతదేశంలోని పిల్లలలో టైప్ 1 మధుమేహం (టి 1 డి) నిర్వహణలో తన నిబద్ధతకు మరో కలికి తురాయిని జోడించింది నోవో నార్డిస్క్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ (న్నేఫ్). ఇది నోవో నార్డిస్క్ ఇండియా స్థాపించిన ప్రభుత్వేతర సంస్థ. తెలంగాణ ప్రభుత్వం సహకారంతో ఇది మహాత్మా గాంధీ మెమోరియల్ హాస్పిటల్లో 10వ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ను ఏర్పాటు చేసింది. వివిధ రాష్ట్ర ప్రభుత్వాలతో సన్నిహిత భాగ స్వామ్యంతో ప్రతిష్ఠాత్మకమైన వైద్య కళాశాలల నుండి పనిచేసే సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్ ద్వారా టి1డి తో నివ సించే వ్యక్తుల కోసం న్నేఫ్ సుస్థిరమైన సంరక్షణకు మద్దతునిస్తోంది. ఈ నేపథ్యంలో, న్నేఫ్ క్రమక్రమంగా ప్రత్యేకమైన సీఓఈలను భారతదేశవ్యాప్తంగా అభివృద్ధి చేసింది. సామర్థ్యాన్ని పెంపొందించే తక్షణ అవసరాన్ని తీరుస్తుంది. ఇది సంప్రదింపుల కోసం ప్రత్యేక డైటీషియన్, రెగ్యు లర్ హెల్త్ చెకప్ల కోసం డాక్టర్లు, డయాబెటిస్ మానిటరింగ్, లేబొరేటరీ పరీక్షలు మరియు మొత్తం టి1డి కేర్ ఎకో సిస్టమ్ను బలోపేతం చేసే ప్రయత్నాలతో సహా అనేక సేవల ద్వారా సంపూర్ణ సంరక్షణను అందిస్తుంది. ఈ కేంద్రం ఏర్పాటును ప్రశంసిస్తూ, నోవో నార్డిస్క్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ విక్రాంత్ శ్రోత్రియ మాట్లాడుతూ వరంగల్లో మా 10వ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ను ప్రారంభించడం మాకు చాలా ఆనందంగా ఉంది. ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ ఇటీవల జరిపిన ఒక అధ్యయనం ప్రకారం, భారతదేశంలో సుమారు 101 మిలియన్ల మంది మధుమేహంతో జీవిస్తున్నారు మరియు మరో 136 మిలియన్ల మంది ప్రజలు ప్రీ–డయాబెటిస్ దశలో ఉన్నారు. దేశంలో మధుమేహం యొక్క మెరుగైన నిర్వహణ కోసం మేం ప్రభుత్వ సంస్థలు, ఆరోగ్య అధికారులు, విధాన రూపకర్తలతో సహకారాన్ని చురుకుగా ప్రోత్సహిస్తున్నాం. ఈ సహకారం శక్తి, సామర్థ్యాన్ని పెంపొందించడం ద్వారా యాక్సెసిబిలిటీని మెరుగుపరచాలనే మా ఆశయానికి అనుగుణంగా ఉంటుంది. మేం ఆరోగ్య సంరక్షణ నైపుణ్యాన్ని పెంపొందించడానికి, భారతదేశంలో మధుమేహ సంరక్షణ వ్యవస్థను బలోపేతం చేయడానికి కట్టుబడి ఉన్నాం అని అన్నారు. ఈ సందర్భంగా మహాత్మాగాంధీ మెమోరియల్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ వి చంద్రశేఖర్ ఎన్ఎన్ ఈఎఫ్కు కృతజ్ఞతలు తెలువుతూ, టైప్ 1 డయాబెటిస్తో బాధపడుతున్న వారికి నాణ్యమైన వైద్యం అం దించడానికి మరియు ఇన్స్టిట్యూట్లో అందుబాటులో ఉన్న ఇంటిగ్రేటెడ్ కేర్ నుంచి ప్రయోజనం పొందేం దుకు ఏర్పాటు చేయబడిన ఈ ప్రత్యేక క్లినిక్ గురించి వరంగల్ ప్రజలు తెలుసుకోవాలని మేం కోరుకుంటున్నాం.

## పారిశుద్ధ్య కార్మికులకు సంరక్షణ కిట్లను పంచిన కార్పొరేటర్ సుజాత నాయక్



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్: హస్తినాపురం డివిజన్ వార్డ్ కార్యాలయంలో కార్పొరేటర్ బానోత్ సుజాత నాయక్ గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పారిశుద్ధ కార్మికుల సంరక్షణ కొరకు వారికి ఉపయోగపడే వస్తువులను గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ వారి ఆధ్వర్యంలో గురువారం పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కార్పొరేషన్ అభివృద్ధిలో పారిశుద్ధ్య కార్మికుల పాత్ర ఎంతో ముఖ్యమైనదని, ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని రానున్న రోజుల్లో వారి సంక్షేమానికి కృషి చేస్తానని మాటిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ పారిశుధ్య కార్మికులు స్థానిక నాయకులు రామచంద్రనాయక్ ,పోగుల నరసింహ ,సతీష్ గౌడ్, భానుత్ శ్రీనివాస్ నాయక్ ,కప్పురా నాయక్, భవాని ,గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


PRESENTING
THE FIRST AND BIGGEST OUTLET MALL IN HYDERABAD
నేడే
గొప్ప ప్రారంభం
VALUE ZONE HYPER MART
FASHION
FOR MEN, WOMEN & KIDS
UPTO 50% OFF
100+
NATIONAL & INTERNATIONAL BRANDS
GROCERIES
5000+
VALUE DEALS...
1+1 OFFERS
ON 200+ PRODUCTS
FURNISHING
FOOTWEAR &
LUGGAGE
UPTO 70% OFF
MOBILE
ACCESSORIES
UPTO 80% OFF
*Images shown above are indicative only. Color or Model may differ from the pictures shown
*Conditions Apply.
doocreative.com
GRAND INAUGURATION
TODAY AT 11.00 AM BY
SRI NANDAMURI
BALAKRISHNA GARU
VALUE ZONE
HYPER MART
@PATANCHERU
Fashion for Men, Women & Kids | Footwear | Groceries | Furnishing | Luggage | Food Court | Accessories | Kids Play Zone (Free)
Ample Parking Space